

అమీర్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహ, కట్టా బలరామ్, రాజు తదితరులు పాల్గొన్నారు. – అమీర్‌పేట్, జనవరి 1



మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బీఆర్ఎస్ నాయకులు జీ.పవన్‌కుమార్ గౌడ్, బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, జగదీశ్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సునీల్, కృష్ణా గౌడ్, అశోక్ చారి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బన్సీలాల్‌పేట, జనవరి



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల ముఖ్య నాయకులు , తదితరులు పాల్గొన్నారు. – బేగంపేట

# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ● ఆలయాలకు పోటెత్తిన భక్తజనం ● ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు**

బంజారాహిల్స్/బేగంపేట్,జనవరి 1: శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ మంత్రి , సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈక్రమంలో అమ్మవారికి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, కోషికే కిరణ్మయి కిషోర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పరిధిలో..**

● నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, ఖైరతాబాద్, సోమాజిగూడ, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి.


● జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచే వేలాదిమంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. పెద్ద సంఖ్యలో వచ్చిన వాహనాలతో సమీపంలోని రహదారులన్నీ నిండిపోయాయి.



ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

● నూతన సంవత్సరం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని జగన్నాథ టెంపుల్‌లో నగరంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

● శ్రీనగర్‌కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, బంజారాహిల్స్‌లోని హరేకృష్ణ స్వర్ణదేవాలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.



పెద్దమ్మ గుడి దేవాలయంలో..



బిర్లా మందిర్ దేవాలయంలో..



పూరి జగన్నాథ్ దేవాలయంలో..



● జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేలాదిగా వచ్చిన భక్తులను నియంత్రించేందుకు భారీగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. విపరీతంగా వాహనాలు రావడంతో సమీపంలోని రోడ్లపై గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఒకవైపు ముఖ్యమంత్రి కాన్వాయ్ , మరోవైపు పెద్దమ్మగుడికి వచ్చిన భక్తులతో సమీపంలోని రోడ్లపై ప్రత్యక్ష నరకం కనిపించింది.



**ఇంటింటా అందజేత:** శ్రీ రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాముడిని పూజించిన అక్షింతలు, రామమందిర నమూన, ఫొటోలను సోమవారం చాచానెహ్రూనహర్‌లో ఇంటింటికీ వెళ్లి అందజేశారు. జనవరి 22న రామ మందిరం ప్రారంభం, రాముడి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని, అదే రోజు ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలన్నారు. అదేవిధంగా ఇంట్లో వారందరూ అక్షింతలు తలపై వేసుకోవాలని ట్రస్ట్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సురేశ్‌కుమార్, కృష్ణ, ప్రభాకర్‌లు వివరించారు.
బన్సీలాల్‌పేట,జనవరి 1

## 90మంది మందుబాబులపై కేసులు

బంజారాహిల్స్/హిమాయత్‌నగర్/ఖైరతాబాద్,జనవరి 1: న్యూ ఇయర్ వేడుకల్లో పీకలదాకా మద్యం సేవించి వాహనాలు నడిపిస్తున్న వారిని కట్టడి చేసేందుకు పోలీసులు అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సుమారు 8ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

● జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మోతాదుకు మించి మద్యం సేవించిన 59 మంది మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

● బంజారాహిల్స్ ట్రాఫిక్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 31 మందుబాబులు మోతాదుకు మించి మద్యం సేవించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కడంతో వారిపై కేసులు నమోదు చేశారు.

● **హిమాయత్‌నగర్‌లో..**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 57మంది వాహనదారులపై నారాయణగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ ఎం.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలను నిర్లక్ష్యంగా నడిపిన 57 మందిని గుర్తించి అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు.అందుల్లో ఆరు కార్లు, నాలుగు ఆటోలు, నలబై ఏడు బైక్‌లు ఉన్నట్లు తెలిపారు.

**ఖైరతాబాద్ పీఎస్ పరిధిలో..**

నూతన సంవత్సరం సందర్భంగా ఖైరతాబాద్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో భారీగా డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి, రవీంద్రభారతి, ఖైరతాబాద్ చౌరస్తాలో వాహనదారులకు పరీక్షలు నిర్వహించగా, 36 మంది మద్యం సేవించినట్లు గుర్తించారు. వారికి జరిమానాలతో పాటు కేసు నమోదు చేశారు.



## సై్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. అన్నదానం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, పద్మారావునగర్‌కు చెందిన సై్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారికి భోజనం సమకూర్చామని సై్క ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. – బన్సీలాల్‌పేట్, జనవరి 1 :

## మోదీ ప్రభుత్వంపై బలమైన పోరాటాలు చేయాలి

హిమాయత్‌నగర్,జనవరి1: దేశంలోని కార్మికవర్గం అనేక సమస్యలు,సవాళ్లను ఎదుర్కొంటుందని,2024 ఏడాది కాలంగా కార్మికులు బలమైన పోరాటాలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసఫ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపు నిచ్చారు.సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం, ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు.